గాంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

# 5 లక్షల పోలీసు పోస్టులు ఖాళీ

**ఈనాడు, దిల్లీ:** దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 5.42 లక్షల పోలీసు పోస్టులు ఖాళీగా ఉన్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ జి.ఆహిర్ తెలిపారు. మంగళవారం లోక్‌సభలో ఓ లిఖితపూర్వక ప్రశ్నకు ఈమేరకు సమాధానం ఇచ్చారు. దేశంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 22,63,222 పోలీసు పోస్టులు ఉండగా అందులో ప్రస్తుతం 17,21,101 మంది మాత్రమే పనిచేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 12,912, తెలంగాణలో 12,240 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు.